క్లుప్తంగా

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



సమీక్షలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కూసుమంచి: మార్చి 8న కూసుమంచి శివాలయంలో జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం ఆలయంలో సమీక్ష నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. ఆలయానికి మహాశివరాత్రి రోజున అధిక సంఖ్యలో భక్తులు రానుండటంతో ప్రతి ఏడాది లాగానే లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈఓ శ్రీకాంత్ వివరించారు. సమావేశంలో సాధు వీరప్రతాప్‌రెడ్డి, చెన్నా మోహన్, మాదాసు ఉపేందర్ పాల్గొన్నారు.

పిండిప్రోలు యువతికి పీజీటీ



నియామకపత్రం అందుకుంటున్న ప్రణతి

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన యువతి అక్కినపల్లి ప్రణతి తెలంగాణ గురుకుల పీజీటీ పోస్టు సాధించింది. గ్రామానికి చెందిన అక్కినపల్లి కృష్ణ, ఉపేంద్రమ్మ కుమార్తె ప్రణతి ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసి బయోలాజికల్ సైన్స్ విభాగంలో పీజీటీ సాధించింది. గురువారం హైదరాబాద్‌లో ఆమెకు నియామకపత్రం అందించారు.

వద్దిరాజును కలిసిన మేకలతండా వాసులు



రవిచంద్రకు శుభాకాంక్షలు చెబుతున్న మేకలతండా గ్రామస్తులు

తిరుమలాయపాలెం: రెండోసారి రాజ్యసభకు ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం మండలంలోని మేకలతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుగులోతు చిన్న, బానోతు సూర్యా, బాసునాయక్, బానోతు లచ్చిరాం, హనుమ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కామేపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆదిలక్ష్మి, నాగబసవమ్మ, జానకీ, పద్మ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఊరుపేరుభైరవకోన
వినోద - మేడాబే-అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్	
సాయిరాం	రాజధాని ఫైల్స్
ఆదిత్య (కేపీఎస్)	ఓయ్
శ్రీనివాస	ఈగల్
సుందర్	హను-మాన్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	22	బచ్చలికూర	3
వంకాయ	36		20
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	56	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	46	తోటకూర	2
దొండ	40		10
పొట్లకాయ	48	గోంగూర	2
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	26	మెంతికూర	3
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		30
చామగడ్డ	56	పుదీన	1
క్యారెట్	26		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

బంద్ ప్రశాంతం

సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్ ప్రశాంతంగా ముగిసింది. అఖిలపక్షం నాయకులు, అన్ని వర్గాల కార్మికులు, పలు సంఘాల నాయకులు సమ్మెలో పాల్గొనగా.. నల్ల రిబ్బన్‌లు ధరించి ఉపాధ్యాయులు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. న్యాయవాదులు సైతం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మిక, కర్షకుల కోసం ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను కాలరాయడం దుర్మార్గమని తెలిపారు. కాగా, పలుచోట్ల వామపక్ష పార్టీల అనుబంధ కార్మిక సంఘాల నేతలతోపాటు సమ్మెకు సంఘీభావంగా వచ్చిన వారు రాస్తారోకోలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు.

-సాక్షి నెట్‌వర్క్



బంద్ కారణంగా ఖమ్మం నగరంలో మూసి ఉంచిన పెట్రోల్ బంక్



ఖమ్మంరూరల్: రాస్తారోకో చేస్తున్న నాయకులు



ఖమ్మంసహకారనగర్: ఖమ్మంలోని మోమినాన్ పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



రఘునాథపాలెం: మంచుకొండలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నేతలు



ఖమ్మంమామిళ్లగూడెం: నిరసన తెలుపుతున్న డ్రైవర్లు



ఖమ్మంవ్యవసాయం: బంద్‌లో మార్కెట్ కార్మికులు



కామేపల్లి: బంద్‌లో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు



కూసుమంచి: సమ్మెలో పాల్గొన్న నాయకులు



తిరుమలాయపాలెం: రాస్తారోకో నాయకులు



నేలకొండపల్లి: సమ్మెలో పాల్గొన్న నాయకులు



ఖమ్మంఅర్బన్: టీఎన్జీవోస్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో..



ప్రదర్శన నిర్వహిస్తున్న అఖిలపక్షం నేతలు..



రఘునాథపాలెం: వేపకుంట్ల పాఠశాలలో ఉపాధ్యాయుల నిరసన

పద్మనాభుల వీర్రాజు చిరస్మరణీయులు

ఖమ్మంమయూరిసెంటర్: జనంలో జీవించి మరణించిన పద్మనాభుల వీర్రాజు చిరస్మరణీయులు అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు గాదె మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని గుమస్తాల సంఘం భవనంలో వీర్రాజు సంస్మరణ సభ నిర్వహించారు. మాధవరెడ్డి మాట్లాడుతూ.. అనేక ప్రజా ఉద్యమాలు, కమ్యూనిస్టు ఉద్యమానికి నిరంతరం సహకారం అందించిన చరిత్ర గుర్తుండిపోతుందన్నారు. సభలో వీర్రాజు కుమార్తె, పీఓడబ్ల్యూ బాధ్యులు ఝాన్సీ, సున్నా మాధవరావు, ఎర్ర వెంకన్న, ఎర్రా శ్రీనివాస్, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, సీపీఐ నాయకులు మేకల శివప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నల్లమోతు తిరుమల్‌రావు, ధనాల కొండయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి యం.రాజేంద్రప్రసాద్, మాస్‌లైన్ నాయకులు శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

కులగణన నిర్ణయంపై హర్షం

ఖమ్మంమామిళ్లగూడెం: చట్టసభలతోపాటు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయం జరిగేలా సమగ్ర కుల గణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడంపై తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కులగణన పూర్తయితే అన్ని కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు దక్కే అవకాశముంటుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నియామకం



ఏముల సీతక్క

ఖమ్మంమామిళ్లగూడెం: సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఖమ్మానికి చెందిన ఏముల సీతక్క నియమితులయ్యారు. సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ ఎస్.సత్యనారాయణ ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శ్రీకుసుమ హరినాథుల కల్యాణం



తిరుమలాయపాలెం: కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



ఖమ్మంగాంధీచౌక్: సూర్యుడికి నమస్కరిస్తున్న దృశ్యం

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని శ్రీకుసుమ హరినాథబాబా కల్యాణ ఉత్సవాలను శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు శ్రీకుసుమ హరినాథుల దేవతామూర్తుల విగ్రహాలకు ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో ఆలయ పూజారి సుందరకుమారచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు జరిపించారు. అనంతరం దేవతామూర్తుల విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తుల భజనలు, నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గోళ్ల రేణుక, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతమ్మ, గోపయ్య కల్యాణం

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మ - గోపయ్య స్వామి కల్యాణాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోయినపల్లి లక్ష్మణ్‌గౌడ్, శైలజ, వరుణ్ కృష్ణ, రిషిత, వెంకన్న, రమ, గురుస్వామి, పావురాల శ్రీను పాల్గొన్నారు.

ఊరేగింపు

కామేపల్లి: కొమ్మినేపల్లి గ్రామంలో శుక్రవారం గోపయ్యస్వామి సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మతల్లి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. మేళతాళాల మధ్య తిరుపతమ్మ మాలధారులు పాటలు, నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

రథసప్తమి వేడుకలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్‌లో ఉన్న శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఆలయంలో ఏడు గుర్రాలతో ఉన్న సూర్య భగవానునికి ఆలయ అర్చకులు దాములూరి ప్రత్యేక అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని సూర్యభగవానునికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

జాఫర్ బావి పరిశీలన

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలోని 38వ డివిజన్ ఖిల్లాలో ఉన్న జాఫర్ బావి అభివృద్ధి పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పరిశీలించి మాట్లాడారు. 400 ఏళ్ల కిందట కాకతీయుల కాలంలో నిర్మించిన ఖిల్లాను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మిక్కిలినేని నరేందర్, యండీ ఖాదర్‌బాబా, మహ్మద్ ఆశ్రిఫ్, గౌస్, ముఖీం, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ధర్నా..



నిరసన తెలుపుతున్న టీఎన్జీవోస్ నాయకులు



ధర్నా చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

ఖమ్మంసహకారనగర్: సీపీఎస్ రద్దు, ఆదాయ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ నినాదంతో ఆలిండియా ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు లాంబ, టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్ ఆధ్వర్యంలో లంచ్ అవర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ.. ఉద్యోగులు ఏడాదికి సుమారు రెండు నెలల జీతాన్ని ఆదాయ పరిమితి వల్ల కోల్పోవాల్సి వస్తోందని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఇది సరైన పద్ధతి కాదని, ఆదాయ పన్ను పరిమితిని 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. 15 ఏళ్లుగా సీపీఎస్ రద్దు కోసం పోరాటం జరుగుతోందని, కొన్ని రాష్ట్రాలు స్వచ్ఛందంగా రద్దు చేశాయన్నారు. కార్యక్రమంలో నందగిరి శ్రీను, జీఎస్ ప్రసాద్‌రావు, శాబాసు జ్యోతి, వెంకటరెడ్డి, నాగుల్‌మీరా, చుంచు వీరనారాయణ, కట్టా నవీన్, స్వర్ణలత, శాంతకుమారి, స్వప్న, వై.శ్రీనివాసరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ధర్నా

ఖమ్మంవ్యవసాయం: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఖమ్మం ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట ఆ శాఖ జేఏసీ నాయకత్వంలో ఇంజనీర్లు, ఉద్యోగులు భోజన విరామంలో ధర్నా నిర్వహించారు. జేఏసీ చైర్మన్ తక్కెళ్లపల్లి శేషగిరిరావు, కన్వీనర్ హీరాలాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చే పనిలో ఉందని, దీంతో వినియోగదారులకు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు వి.రవికుమార్, టి.వెంకటేశ్వర్లు, సుధాకర్, బాబూరావు, సురేశ్, వెంకటేశ్వరరావు, నాగేంద్రకుమార్, పుష్పరాణి, కె.నాగేశ్వరరావు, భవానీ, రేణుక, శ్రీలత, హరిత తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పథకాలు అందేలా చూడాలి



పీడీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

ఖమ్మంమామిళ్లగూడెం: దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుంచం ఉప్పలయ్య కోరారు. ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాంగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పలు సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో నూకపోగు కోటికింగ్, షేక్‌జానీ, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

భోగ్‌బండార్ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంవన్‌టౌన్: ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్‌బండార్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న వేడుకలు నిర్వహించనుండటం హర్షణీయమన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబురాలను ప్రారంభిస్తారని తెలిపారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మంమామిళ్లగూడెం: ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) నూతన కమిటీని శుక్రవారం రాత్రి ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బుగ్గవీటి లింగమూర్తి, అధ్యక్షుడిగా పగిళ్లపల్లి నరసింహారావును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, గుర్రం రామారావు, ఎస్ఎస్ రామయ్య, ఆర్.సునీత, సీహెచ్ రామకృష్ణ, బి.వీరభద్రం, ఎం.హరిబాబు, శ్రీహరి, కార్యదర్శిగా గుగ్గిళ్ల రోశయ్య, కోశాధికారిగా సరిత తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పగిళ్లపల్లి నర్సింహారావు మాట్లాడుతూ.. వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యదర్శి మాట్లాడగా.. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

మురికి కూపంగా ఎంసీహెచ్

ఇబ్బందులు పడుతున్న రోగులు



నిల్వ ఉన్న మురికినీరు

ఖమ్మంవైద్యవిభాగం: మాతా శిశు ఆరోగ్య కేంద్రం మురికి కూపంలా తయారైంది. మురుగు నీరు నిల్వ ఉండటమే కాకుండా పైపుల నుంచి లీకేజీలతో ఆస్పత్రి ఆవరణ అంతా కంపుకొడుతోంది. దీనికి తోడు నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి చాలా ప్రాంతాల నుంచి గర్భిణులు, మహిళలు, చిన్నారులు వైద్య సేవలకు వస్తుంటారు. ఇక్కడ నిత్యం 25కు పైగా డెలివరీలు నిర్వహిస్తుంటారు. ప్రతీ రోజు 400లకు పైగా ఓపీ సేవలు ఉంటాయి. ఇన్‌పేషంట్ వార్డులు ఎప్పుడూ నిండిపోయి ఉంటాయి. నిరంతరాయంగా వైద్య సేవలు కొనసాగుతున్నా పారిశుద్ధ్య నిర్వహణలో మాత్రం చేతులెత్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక విభాగం ఉన్నా, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఆస్పత్రి ఆవరణ అంతా దుర్గంధం వెదజల్లుతోంది. డ్రెయినేజీల నిర్వహణ సరిగా లేకపోవటంతో ఆస్పత్రి ఆవరణలోనే మురికినీరు బయటకు పోకుండా నిల్వ ఉంటోంది. మురుగునీటిలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుండటంతో పాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఆస్పత్రిలో సేవలు పొందడానికి వచ్చే రోగులు వాటి బారిన పడి ఇతర అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. అంతేకాకుండా ఆస్పత్రిలో లీకేజీల సమస్య చాన్నాళ్లుగా వేధిస్తోంది. పైపుల నుంచి తరచూ మురికినీరు బయటకు వస్తుండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడూ నామమాత్రంగా రిపేర్లు చేస్తున్నా శాశ్వత పరిష్కారం మాత్రం చూపట్లేదు. ఇకనైనా ఆస్పత్రిలో పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు రోగులు కోరుతున్నారు.

ఈజీఎస్, ఐకేపీ పనులపై సమీక్ష



డీఆర్‌డీఓను సన్మానిస్తున్న ఐకేపీ ఉద్యోగులు

తిరుమలాయపాలెం: ఈజీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై ఖమ్మం డీఆర్‌డీఓ సన్యాసయ్య శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సెర్ప్, ఈజీఎస్ పనులపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. లక్ష్య సాధనలో ఎక్కడా వెనుకపడొద్దని, బ్యాంక్ లింకేజీ, లోకోస్ యాప్ గురించి పలు సూచనలు చేశారు. అనంతరం డీఆర్‌డీఓ సన్యాసయ్య, నూతన ఎంపీడీఓ శేషాద్రిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీఎం అలివేలు మంగ, సీసీలు బండ్ల నాగేశ్వరరావు, రవి, జైపాల్, దేవసుందరం, రేణుక, సావిత్రి, అనిత, శేఖర్, ఈసీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌ను ఖండించండి



నిరసన తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, అజ్ఞాత దళ నేత అశోక్, వరంగల్ జిల్లా కార్యదర్శి గోపన్నతో పాటు మరో ఇద్దరిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకులు ఎం.గిరి అన్నారు. శుక్రవారం అరెస్ట్‌లను నిరసిస్తూ జెడ్పీసెంటర్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేసిన తమ నాయకులను తక్షణమే కోర్టులో హాజరుపర్చాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎల్.క్రాంతికుమార్, ఇరుగు రాము, యాకోబు, నిర్మల, బుజ్జి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ వెల్లడించారు. ఖమ్మంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాల నేపథ్యాన ఇకపై బీఆర్ఎస్‌లో కొనసాగలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని తెలిపారు. తనతో పాటు మరికొందరు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారని తెలిపారు. నాయకులు వంటికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, వరద నరసింహారావు, కంచర్ల దయాకర్, మందడపు వెంకటేశ్వరరావు, వల్లూరి తిరుపతిరావు, సింగ్ శ్రీనివాస్, కుమ్మరి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.